ప్రజాశక్తి
శనివారం 4 మార్చి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

భారీగా తరలిపోయిన ధాన్యం

- ఆర్‌బికేల ద్వారా అరకొరగా కొనుగోలు
- మూడు జిల్లాల్లోనూ లక్ష్యానికి దూరంగా సేకరణ
- తెలంగాణ వ్యాపారులదే హవా!

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి



రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె) ద్వారా ధాన్యం కొనుగోలు మొక్కుబడిగా ఉంది. ఖరీఫ్ సీజన్‌లో ఈ-క్రాప్‌లో నమోదైన రైతులందరి వద్ద నేరుగా ధాన్యం కొంటామని అధికారులు చేసిన ప్రకటనలు కార్యరూపం దాల్చలేదు. మిల్లర్ల ప్రమేయం లేకుండా వాలంటీర్ల ద్వారా కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినా ఆచరణలో ప్రభుత్వ ప్రకటనలన్నీ ఆరంభశూరత్వంగానే మిగిలాయి.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఐదు లక్షల ఎకరాల్లో వరి సాగవగా 15 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఉమ్మడి జిల్లాలో గతేడాది ఇదే సమయానికి రెండున్నర లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ ఏడాది కేవలం 80 వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. జిల్లాలో ఇప్పటికీ కళ్లాల్లో రైతులు ధాన్యం కుప్పలు వేసి ఉంచారు. రబీ పంటలను నూర్పిడి చేసిన తరువాత ఖరీఫ్‌లో పండించిన ధాన్యాన్ని విక్రయిస్తామని డెల్టా రైతులు చెబుతున్నారు. డెల్టాలో కనీసం లక్షన్నర టన్నుల ధాన్యం నిల్వ ఉంది. జిల్లాలో బిపిటి, సన్నబియ్యం రకాలు ఎక్కువగా సాగు చేస్తున్నందున్న కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర వస్తుందని భావించి పొలాల్లో కుప్పలు వేసి మార్చి తరువాత విక్రయించడం ఆనవాయితీగా వస్తుంది.

ప్రధానంగా గుంటూరు జిల్లాలో ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన ధాన్య సేకరణ లక్ష్యం కేవలం 37 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. జిల్లాలోని 14 మండలాల ద్వారా కేవలం 13,600 టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. పల్నాడు జిల్లాలో 61 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా 2400 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. బాపట్ల జిల్లాలో లక్షా 35 వేల టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 64 వేల టన్నులు కొనుగోలు చేశారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ధాన్యం సేకరణకు ప్రభుత్వం అతి తక్కువగా లక్ష్యం నిర్ధేశించినా అధికారులు చొరవచూపి లక్ష్యం నెరవేర్చేందుకు తగిన కృషి చేయలేదనే విమర్శలు వస్తున్నాయి. ఉత్పత్తి లక్ష్యం కంటే ధాన్య సేకరణ లక్ష్యం తక్కువగా నిర్ధేశించడంపై అవసరాన్ని బట్టి లక్ష్యం పెంచుతారని డిసెంబరు నెలాఖరు వరకు అధికారులు చెబుతూ వచ్చారు. కానీ నిర్ధేశించిన లక్ష్యంలో సగం కూడా పూర్తికాకపోవడంతో ఇక ఈ సీజన్‌కు ఇంతేనని సరిపెట్టుకోవడం రైతుల వంతైంది. అయితే బహిరంగ మార్కెట్‌లో ధాన్యం ధరలు ఆశాజనకంగా ఉండటం వల్ల రైతులు మార్కెట్‌లో నేరుగా అమ్ముకున్నారని అధికారులు చెబుతున్నారు.

▶ 2లో

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-ముప్పాళ్ల



మృతుడు గోగుల అంజయ్య (ఫైల్)

పంట నష్టం.. అప్పుల ఒత్తిడి తాళలేక పురుగుమందు తాగి కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని మాదలలో చోటుచేసుకుంది. స్థానిక వివరాల ప్రకారం.. మాదల గ్రామానికి చెందిన గోగుల అంజయ్య (40) గ్రామంలోనే 8 ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నాడు. మూడేళ్ల నుంచి రూ.లక్షల అప్పుచేసి పెట్టుబడి పెట్టాడు. అయితే నష్టం రావడంతో రూ.14 లక్షల వరకు అప్పులు మిగిలాయి. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురై గురువారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. కుటుంబ సభ్యులు గమనించి సత్తెనపల్లి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు.



గుంటూరులో నిరసనలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

గ్యాస్ ధరల పెంపుతో ప్రజలపై పెనుభారం

సిపిఎం ఆధ్వర్యంలో పలుచోట్ల నిరసనలు 4,5 లో

మందలించారని ఆత్మహత్యకు నిర్ణయం

- వాడరేవు సముద్రానికి బయలుదేరిన ఇద్దరు విద్యార్థులు
- ఆటో డ్రైవర్ చాకచక్యంతో సురక్షితం

ప్రజాశక్తి - చీరాల (బాపట్ల జిల్లా)

బడికి వెళ్లకుండా ఇద్దరు విద్యార్థులు బాపట్ల జిల్లా చీరాలలోని వాడరేవు వెళ్లి ఆత్మహత్య చేసుకుందామని ఆటో ఎక్కి చర్చించుకుంటున్నారు. వీరి మాటలు విన్న ఆటో డ్రైవర్ వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించి వారి ప్రాణాలను కాపాడాడు. వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు చెందిన ఇద్దరు 9వ తరగతి విద్యార్థులు గురువారం మధ్యాహ్నం చిరాల పట్టణానికి వచ్చి యేసుబాబు అను అటోడ్రైవర్ ఆటో ఎక్కారు. వాడరేవు వెళ్లాలని అడిగారు. అయితే వీరి వద్ద పుస్తకాలు ఉండటం, ప్రవర్తన అనుమానంగా ఉండటంతో యేసుబాబు వారిని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించాడు. వీరిని పోలీసులు విచారణ చేయగా వారు ఆత్మహత్య చేసుకోవడానికి వాడరేవు వెళుతున్నట్లు తేలింది. దీంతో సిఐ మల్లికార్జునరావు వారికి నచ్చచెప్పి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. చాకచక్యంగా వ్యవహరించిన ఆటో డ్రైవర్ యేసుబాబును సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

పల్నాడు డిఇఒ తీరు అభ్యంతరకరం

స్థాయి సంఘ సమావేశాల్లో మండిపడ్డ కెఎస్ లక్ష్మణరావు, హెనీ క్రిస్టినా



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా.. హాజరైన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఇతర సభ్యులు

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధుల పట్ల పల్నాడు డిఇఒ మేకతోటి వెంకటప్పయ్య వ్యవహార శైలి తీవ్ర అభ్యంతరకరంగా, అసభ్యకరంగాను ఉందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మండిపడ్డారు. పల్నాడు డిఇఒ వెంకటప్పయ్యను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని లక్ష్మణరావు కోరారు. జెడ్పీ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ స్థాయిసంఘ సమావేశాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశాల్లో పలువురు జెడ్‌పిటిసిలతోపాటు, కెఎస్ లక్ష్మణరావు, చెడ్‌పి చైర్‌పర్సన్ సైతం వెంకటప్పయ్య వ్యవహారశైలి పట్ల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 4వ స్థాయి సంఘ సమావేశంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇటీవల వినుకొండలో ఉపాధ్యాయలతో సమీక్షలో డిఇఒ వెంకటప్పయ్య ఉపాధ్యాయులను పరుషపదజాలంతో దుర్భాషలాడారన్నారు. గతంలో పలుమార్లు సరిచేసుకోమని కోరినా ఎలాంటి మార్పూ రాలేదని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఉపాధ్యాయులను హీనంగా చూసే అధికారి విద్యాశాఖలో ఉండకుండా ఇతర శాఖకు వెళ్లాలని హితవు పలికారు. ఇంతలో జెడ్‌పి చైర్‌పర్సన్ కలుగ చేసుకొని తనపట్ల కూడా వెంకటప్పయ్య వైఖరి తీవ్ర అభ్యంతరకరంగా ఉందన్నారు. ఒక ఉపాధ్యాయుడి విషయంలో తాను ఇచ్చిన లేఖపై సదరు ఉపాధ్యాయుడిని, తనను కూడా దూషించినట్లు తెలిసిందన్నారు. కొందరు

▶ 2లో

ఉపాధ్యాయులకు డిఇఒ క్షమాపణలు చెప్పాలి : ఫ్యాప్టో

2 లో

పల్నాడు డిఇఓ తీరు అభ్యంతరకరం

(మొదటి పేజీ తరువాయి)

జెడ్‌పిటిసిలు కూడా పల్నాడు డిఇఓ తీరుపై సమావేశంలో అభ్యంతరం తెలిపారు. కాగా స్థాయి సంఘ సమావేశానికి పల్నాడు డిఇఓ గైర్హాజరవడం గమనార్హం.

పలు అభివృద్ధి పనులకు అమోదం

జెడ్‌పి ద్వారా చేపట్టాల్సిన వివిధ పనులకు స్థాయి సంఘ సమాశంలో ఆమోదం తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.6.30 కోట్లతో 112 రకాల పనులకు ఆమోదం తెలిపారు. జెడ్‌పి ఆస్తుల పరిరక్షణకు మండల స్థాయిలోనూ జెడ్‌పిటిసిలు అధ్యక్షతన, ఎంపిడిఒలు కన్వీనర్లుగా కమిటీలు ఏర్పాటు చేసి, వారికీ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్లు జెడ్‌పి చైర్‌పర్సన్ తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు పూర్తి స్థాయిలో తీసుకోవట్లేదని, నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని కెఎస్ లక్ష్మణరావు కోరారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో అల్పాహారానికి జిల్లా ప్రజాపరిషత్ ఇస్తున్న నిధులు ప్రధానోపాధ్యాయుల ఖాతాల్లో జమ కాకపోవటంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. హెచ్‌ఎంలు సొంత ఖర్చులతో భరిస్తున్నారని, కావున తక్షణమే అందరికీ అల్పాహారం నిధులు విడుదల చేయాలని కోరారు. సాంకేతిక సమస్యల వల్ల ఆలస్యమైందని, అందరికీ జమవుతాయని అధికారులు తెలిపారు.

భారీగా తరలిపోయిన ధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

రైతులు మార్కెట్‌లో నేరుగా అమ్ముకున్నారని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ ఆంక్షల వల్లే ఆర్‌బికేలకు వెళ్లడం లేదని రైతులు చెబుతున్నారు.

అయితే ఉమ్మడి గుంటూరు జిల్లాలో 'ఎ' గ్రేడు రకం ధాన్యం ఉత్పత్తి చేయడం వల్ల రైతులకు బహిరంగ మార్కెట్‌లో 75 కిలోల బస్తా రూ.1500పైన కొనుగోలు చేశారు. పల్నాడు ప్రాంతం నుంచి ఎక్కువగా తెలంగాణకు ధాన్యం లారీలు తరలిపోయాయి. గుంటూరు జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేశారు. ఇందువల్ల రైతులుకూడా ఆర్‌బికేలకు వెళ్లి తమ ధాన్యం కొనమని అడగలేకపోయారు. కనీస మద్దతు ధర ప్రకారం 75 కిలోల బస్తా రూ.1545కు కొనుగోలు చేయాల్సిఉంది. మార్కెట్‌లో వ్యాపారులు రూ.1500 ఇచ్చినా సమస్యలు లేకుండా అమ్ముకునే అవకాశం రావడంతో ఈ వైపునకు రైతులు మొగ్గు చూపారు. అంతేగాక వరి సాగు చేసిన రైతుల్లో 70 శాతం మంది కౌలు రైతులు ఉండటం వల్ల వీరిలో 20 శాతం మందికే ఈ-క్రాప్ నమోదైంది. మిగతా వారికి ఈ-క్రాప్ లేకపోవడం వల్ల నేరుగా వ్యాపారులకు విక్రయించుకోవడం వల్ల ఆర్‌బికేలకు రైతుల నుంచి వత్తిడి లేకుండా పోయింది.

ఉపాధ్యాయులకు డిఇఓ క్షమాపణలు చెప్పాలి

ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ - పల్నాడు డిఇఓ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం

ప్రజాశక్తి - నరసరావుపేట



సమావేశంలో మాట్లాడుతున్న ఫ్యాప్టో పల్నాడు జిల్లా చైర్మన్ సంపత్ కుమార్

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులని ఉన్నతాధికారి చులకనగా మాట్లాడటం దారుణమని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు పల్నాడు డిఇఓ ఎం.వెంకటప్పయ్య తీరును నిరసిస్తూ పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఫ్యాప్టో పల్నాడు జిల్లా చైర్మన్ బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి పని తీరు ఆయన వ్యవహార శైలి సరిగా లేదన్నారు. సమీక్ష సమావేశాల పేరుతో జిల్లా వేధింపులకు పాల్పడుతున్నారని, సమావేశాలలో తరచూ ఉపాధ్యాయులను హేళన చేసే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతనెల 28న వినుకొండలో నిర్వహించిన విద్యాశాఖ సమీక్ష సమావేశంలో డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులను యూజ్లెస్ ఫెలోస్ అని, ఉపాధ్యాయులంటే తనకు ఎలర్జీ అని వ్యాఖ్యానించారని మండిపడ్డారు. నేనే ముఖ్యమంత్రి అయితే ఉపాధ్యాయుల వేతనాలలో 70 శాతం కోతల విధిస్తాననడం ఆయన మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. అనేక సమావేశాలలో ఉపాధ్యాయుల పట్ల చులకనగా మాట్లాడటం డిఇఓ స్థాయి వ్యక్తికి తగదన్నారు. ఆయన వ్యాఖ్యలపై ఉపాధ్యాయులకు డిఇఓ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఉపాధ్యాయ సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఫ్యాప్టో పల్నాడు జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్, యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షలు పి.ప్రేమ్ కుమార్, ఎపిడిఎఫ్ అధ్యక్షులు ఉస్మాన్, పిఆర్‌టియు అధ్యక్షులు బంక వాసుబాబు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జి విజయ సారథి, ఏపీటీఎఫ్ పి వెంకట్‌రెడ్డి, టి.శివనాగరాజు, ఎన్‌టిఎ నాయకులు సెల్వ రాజు, పిఆర్‌టియు నాయకులు శ్యామ్ మోజేష్, ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు అగస్టస్, ఎస్సీ, ఎస్టీ విఎస్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతి రోగినీ ఆరోగ్యశ్రీలో నమోదు చేయాలి

- **ప్రభుత్వ ఛాతి, సంక్రమిత వ్యాధుల వైద్యశాల అభివృద్ధి సొసైటీ సమావేశం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి**
- **ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభం**

ప్రజాశక్తి-గుంటూరు


ఆక్సిజన్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

గోరంట్లలోని ప్రభుత్వ ఛాతి, సంక్రమిత వ్యాధుల వైద్యశాల అభివృద్ధి సొసైటీ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలు, నాడు-నేడు ద్వారా ఆసుపత్రి అవరణలో రూ.40 కోట్లతో నిర్మిస్తున్న భవనం నిర్మాణ వివరాలు, ఆర్థిక సంవత్సరం ఖర్చు చేసిన నిధులు, ఇతర ఖర్చులపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ఇన్ పేషంట్‌గా చేరి చికిత్స పొందుతున్న రోగులను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద కచ్చితంగ నమోదు చేయాలన్నారు. దీని వలన రోగులకు చికిత్స సమయంలో ఆరోగ్య ఆసరా నగదు అందించవచ్చని, ఆసుపత్రి అభివద్ధికి నిధులు సమకూరుతాయన్నారు. ఆసుపత్రిలో కొంత కాలంగా చికిత్స పొందుతున్న రోగులలో చాలా తక్కువ మంది మాత్రమే డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో నమోదు అవుతున్నారని, వైద్యులు ప్రత్యేక దష్టి పెట్టి నూరు శాతం రోగులను ఆరోగ్యశ్రీ పథకంలో నమోదు చేయించాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 6 కెఎల్ సామర్థ్యం ఉన్న లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్‌ను, 1000 ఎంఎల్ సామర్థ్యం ఉన్న జగనన్న ప్రాణవాయివు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆసుపత్రి అవరణలో రోగులకు తాగునీటి కోసం త్రిబులెక్స్ మాణిక్యవేలు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. సమావేశంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఎ.శ్రావణబాబు, డీసీహెచ్‌ఎస్ జె.హనుమంతరావు, ఎపీఎంఐడీసీ ఈఈ శ్రీధర్, నగరపాలక సంస్థ మెడికల్ ఆఫీసర్ విజయలక్ష్మీ, వేలు ప్రవీణ్ రాజు, ఆసుపత్రి వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

అనవసరమైన వాటికి దూరంగా ఉండాలి

విద్యార్థులకు మోటివేషన్ తరగతుల్లో సైకియాట్రిస్ట్ డాక్టర్ ఫణిభూషణ్

ప్రజాశక్తి - అమరావతి


విద్యార్థులకు వివిధ అంశాలపై వివరిస్తున్న సైకియాట్రిస్ట్ డాక్టర్ ఫణిభూషణ్

అనవసరమైన వాటికి దూరంగా ఉంటే మానసిక రుగ్మతలు దరిచేరవని విద్యార్థులకు ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ ఫణిభూషణ్ సూచించారు. స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఎంఇఒ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు శుక్రవారం నిర్వహించారు. ఫణిభూషన్ మాట్లాడుతూ ఏ పని చేసినా పాజిటివ్ ఆలోచనతో చేస్తే మంచి ఫలితాలు వస్తాయని, భయాన్ని వీడి విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అందరితో సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. వివిధ అంశాలపై విద్యార్థినులు వెలుబుచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీసుసీరాణి, గురుకుల ప్రిన్సిపాల్ కె.పద్మజ, అమరావతి ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూమిని సంరక్షిస్తోంది ఆదిమతెగలే

ప్రజాశకిక్త - ఎఎన్‌యు


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విసి తదితరులు

భూమిని అధ్యయనం చేసే సహజ శాస్త్రమే భూగర్భ శాస్త్రమని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ రాజశేఖర్ పట్టేటి పేర్కొన్నారు. విశ్వ విద్యాలయంలోని భౌగోళిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సదస్సుకు ఆయన శుక్రవారం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. భూమిఎకి, మానవుడికి అవినాభావ సంబంధం ఉందని, భూగర్భ శాస్త్రం పురాతనమైనదని తెలిపారు. నిత్యం నూతన సాంకేతికతతో అభివృద్ధి చెందుతున్న మానవుడు భూమిని అనేక విధాలుగా కలుషితం చేస్తుంటే అడవులలోని గిరిజనులు ఆదిమ తెగల వారు భూమిని సంరక్షించుతున్నారని చెప్పారు. అనంతరం సీనియర్ శాస్త్రవేత్త సిఎస్ఐఆర్ జియో కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ వి.బలరాం, ఉత్తరాఖండ్ నైనిటాల్‌లోని కుమాన్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్సెస్‌కు చెందిన ప్రొఫెసర్ సంతోష్ కుమార్,ఉత్తర ప్రదేశ్ లోని వారణాసి లోని బెనారస్ హిందూ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్.వి.చలపతిరావు,ఉత్తర ప్రదేశ్ ఝాన్సీలోని 'బుందేల్ ఖండ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఎమ్.ఎమ్.సింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పేస్ అప్లికేషన్స్ సెంటర్, విటిఇ అండ్ సి విభాగ సాంకేతిక డైరెక్టర్ ఎ.నాగేశ్వరరావు మాట్లాడారు. సదస్సులో విశ్వవిద్యాలయానికి మరియు ఎపి స్పేస్ అప్లికేషన్స్ సెంటర్‌కు మధ్య ఎంఒయు కుదిరింది. సదస్సులో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ప్రొఫెసర్ భట్టు నాగరాజు, ప్రొఫెసర్ త్రిమూర్తిరావు, ప్రొఫెసర్ మధుబాబు, దేశంలోని పలు ప్రాంతాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

సాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి - తాడికొండ: సాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని గరికపాడు, పణిధరం గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం నియో జకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్‌ను కలసి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో నెలకొన్న సాగునీటి సమస్య పరిష్కారానికి కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డితో చర్చించినట్లు వివరించారు. సాగునీటి సమస్య పరిష్కా రానికి మార్గం సుగమం అయిందని, రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు.



గోల్డ్‌స్మిత్ చంద్రమోహన్‌కు పలువురు నివాళి

ప్రజాశక్తి-తాడేపల్లి: బుధవారం తెల్లవారుజామున మృతిచెందిన తాడేపల్లి పట్ట ణానికి చెందిన ప్రముఖ గోల్డ్‌స్మిత్ జంజనం చంద్రమోహన్ మృతికి శుక్రవారం పలువురు నివాళు లర్పించారు. సిపిఎం సీనియర్ నాయ కులు జొన్నా శివశంకరరావు, తాడేపల్లి సిపిఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, మాజీ టిడిపి పట్టణ అధ్యక్షులు జంగాల సాంబశివ రావు, గఫూర్, ఎ.మురళి నివాళులర్పిం చారు. శనివారం అంత్యక్రియలు జరుగుతాయి.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే చేయూత

ప్రజాశక్తి - దుగ్గిరాల: మండల కేంద్రం దుగ్గిరాల గ్రామానికి చెందిన రెండు కుటుంబాల వారికి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి ఒక్కో కుటుంబానికి 50 వేల రూపాయలు చొప్పున వితరణగా పంపించారు. ఇటీవల మతి చెందిన ముర్తుజా నగర్ కు చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు షేక్ గౌస్ కుటుంబానికి అనారోగ్యంతో బాధపడుతున్న ఎంపీటీసీ సభ్యురాలు పెద్దేటి కావ్య కు ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి జడ్పిటిసి మేకతోటి అరుణ యార్డు చైర్మన్ షేక్ బాజీ సర్పంచ్ బాణావతి కషి బాయ్ నాయకులు కంభం పాటి క్రాంతి కుమార్ చేతుల మీదుగా వితరణను బాధితులకు అందజేశారు.

ధ్వజ స్తంభం ప్రతిష్ట

ప్రజాశక్తి-దుగ్గిరాల: స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజ స్తం భాన్ని ప్రతిష్టించారు. అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు



మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	90,137
మిర్చి ఎగుమతి	:	98,597
మిర్చి నిల్వ	:	73,182

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 22,800
నెం.5	16,000 - 21,000
273	16,000 - 22,000
341	10,000 - 24,000
4884	17,500 - 19,000
సూపర్ 10	20,000 - 20,400
నాన్ ఎసి	
తేజ	9,000 - 22,500
బడిగి	12,000 - 25,500
దేవనూరు డీలక్స్	11,300 - 22,500
తాలుకాయలు	5,000 - 13,000

మనస్థాపంతో భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి-ప్రత్తిపాడు



భార్య భర్తలు గొడవపడి ఆపై భార్య భర్త పై కేసు పెట్టిందన్న మనస్థాపనతో పురుగుల మందు తాగి భర్త మృతి చెందాడు. ప్రత్తిపాడు మండల పరిదిలోని పాతమల్లయపాలెం గ్రామానికి చెందిన యెనిరెడ్డి అంకిరెడ్డి(32)కు మూడేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన వసంత గాయత్రితో వివాహం జరిగింది. వివాహం జరిగిన నాటి నుండి భార్యా భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. వసంత గాయత్రి తన భర్తపై కేసు పెట్టగా ఆ కేసు విచారణ కోర్టులో జరుగుతోంది. ఈ విష యమై మనస్తాపం చెందిన అంక రెడ్డి శుక్రవారం పాత మల్లాయపాలెం గ్రామ శివారులో ని పొలాల్లో పురు గుల మందు తాగి ఆత్మహత్య చేసు కుంటూ ఈ విషయాన్ని తన అన్న శ్రీకాంత్‌రెడ్డి కి ఫోన్ చేసి చెప్పాడు. అంకిరెడ్డిని గుంటూరు జిజిహెచ్ కి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు గా వైద్యులు ధృవీకరించారు. శ్రీకాంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మానాయుడు తెలిపారు.

ఈమని మాజీ సర్పంచ్ మృతి



ప్రజాశక్తి - దుగ్గిరాల: మండలంలోని ఈ మని గ్రామం మాజీ సర్పంచ్ దుగి రాల మండలం వైసిపిఅధ్యక్షుడు యడ్ల సాయికృష్ణ తల్లి గారైన యడ్ల పాండు రంగ విజయలక్ష్మి (72) శుక్రవారం మృతి చెందారు. గుండెకు సంబంధించిన అనారోగ్యంతో కొంతకాలంగా చికిత్స పొందుతున్నారు మెరుగైన వైద్యం కోసం హైద రాబాద్ తీసుకెళ్లిప్పటికీ ఫలితం లేకపోయింది. జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ సిహెచ్ శ్రీనివాస రావు, మండల అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు తాడే పల్లి మండల అధ్యక్షుడు ఎస్.నాగేశ్వర రావు, చిల్లపల్లి యూత్ అధ్యక్షుడు సాయి నివాళులర్పించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ప్రజాశక్తి-యడ్లపాడు : స్థానిక మారుతీనగర్ ఎరుకల కాలనీలో నివాసిస్తున్న కళామందిర్ సెంటర్‌లోని ఓ చికెన్ షాపులో గుమస్తాగా పని చేస్తున్న దాసరి వెంకటేశ్వర్లు(32), అతని స్నేహితుడు శ్రీనివాసరావుతో కలిసి గత నెల 23వ తేదీ తెల్లవారుజామున బైక్‌పై గుంటూరు బయలుదేరారు. యడ్లపాడు నక్కవాగు సమీపంలోకి రాగానే బైక్ అదుపుతప్పి హైవే డివైడర్‌ను ఢీకొనడంతో బైక్‌తో సహా రోడ్డుపై పడిపోయారు. తీవ్రగాయాలైన వీరిని 108 వాహన సిబ్బంది గుం టూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొం దుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు.

NOTICE
IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE::GUNTUR
I.A.NO: 115/2022 IN O.S.NO:313/2008

Between:
Kopparaju Maruthi Kishore ....Petitioner/Plaintiff
AND
Pallapu Edukondalu(Died) & Others ....Respondents/Defendants

To,
R-4/D-4: Pallapu Pavan Kumar, S/o. Laxminarayana, (Proposed Party), R/o.7 th line, srinivasarao Pet, Guntur.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం:115/2022 పిటీషనులో 4వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:10-03-2023 ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:10-03-2023

వై.శివ సూర్య నారాయణ (రమేష్ బాబు),
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
కన్నావారితోట, గుంటూరు.
సెల్: 99481 91003

నోటీసు

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A No.870/22, I.A No.871/22, I.A No.872/22
O.S.No.141/2015

Between:
వరికూటి వెంకట సుబ్బయ్య& ఇద్దరు ... పిటిషనర్/వాదులు
V/S
ఆవంచు వెంకటేశ్వర్లు & ఇతరులు ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To
R9 : శెనగవరపు బాలా త్రిపుర సుందరి, భర్త: భాస్కర లక్ష్మీ నారాయణ, C/o. S.U.B లక్ష్మీ నారాయణ, కొత్తపేట, తాలూకా హైస్కూల్ దగ్గర, తెనాలి టౌన్, గుంటూరు జిల్లా.
R10:అవ్వారి సుధ, భర్త: రవిబాబు, C/o. A.రవిబాబు, తండ్రి: భులయ్య, యూనియన్ బ్యాంక్ దగ్గర, ఓల్డ్ గుంటూరు, గుంటూరు టౌన్ మండలము, గుంటూరు జిల్లా.

మీ పై కోర్టువారు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీ నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు తేది.10-03-2023న ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని లేక ఏజెంటు ద్వారా హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న తెలుపుకొనవల సియున్నది. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది : 10-03-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

స్థలం:దరిశి
తేది:02-03-2023

జి.టి శివశర్మ,
అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా, ఎ.పి.

NOTICE
IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE::GUNTUR
I.A.NO: 116/2022 IN O.S.NO:328/2008

Between:
Kopparaju Maruthi Kishore ...Petitioner/Plaintiff
AND
Pallapu Edukondalu(Died) & Others ...Respondents/Defendants

To,
R-4/D-4: Pallapu Pavan Kumar, S/o.Laxminarayana,(Proposed Party), R/o.7 th line, srinivasarao Pet, Guntur.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం:116/2022 పిటీషనులో 4వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:10-03-2023 ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:10-03-2023

వై.శివ సూర్య నారాయణ(రమేష్ బాబు),
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
కన్నావారితోట, గుంటూరు.
సెల్: 99481 91003

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE::GUNTUR
O.S.No: 469/2018

Between:
Gaddipati Vijaya Raghava Rao .....Plaintiff
AND
Munagala Narsi Reddy ...Defendant
To,
Munagala Narsi Reddy, S/o.Anji Reddy, R/o. Door No:21-16-820, Behind New Vision School, 3rd lane, Anjaneya Pet, Amaravathi Road, Guntur (City&Md& Dist)

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:23-03-2023 న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ తరపు అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 23-03-2023

అవుతు రమాదేవి,
ఆరెగకూటి అశోక్ రెడ్డి,
వాది తరపు న్యాయవాదులు,
15/1 అరండల్ పేట, గుంటూరు.
సెల్-:9848197118

NOTICE
IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.NO:310/2022

Between:
Battula Sudhakar Rao ......Plaintiff
AND
Grandhi Venkateswara Rao ......Defendant
To,
Grandhi Venkateswara Rao, S/o.Anjaneyulu, R/o. Door No:8-1-57, Sangam Bazar, Besides of S.B.I., Sattena palli Town and Mandal, Guntur Dist.,

పై నెంబరు దావాను వాది,తనకు రావలసిన ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేసుకొనగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:27-03-2023 ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:27-03-2023

నెల్లూరి శింగరయ్య,
వాది తరపు అడ్వకేట్,
7వలైను బృందావన్ గార్డెన్స్,
గుంటూరు. సెల్:9849065847

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE::GUNTUR
I.A.No:2032/2018 in O.S.No: 469/2018

Between:
Gaddipati Vijaya Raghava Rao ..... Petitioner/ Plaintiff
AND
Munagala Narsi Reddy ......Respondent/Defendant
To,
Munagala Narsi Reddy, S/o.Anji Reddy, R/o. Door No:21-16-820, Behind New Vision School, 3rd lane, Anjaneya Pet, Amaravathi Road, Guntur (City& Md& Dist)

పై నెంబరు దావాలోని ఇంజంక్షన్ ఐ.ఎ.నెం: 2032/2018లో రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:23-03-2023 న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ తరపు అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 23-03-2023

అవుతు రమాదేవి,
ఆరెగకూటి అశోక్ రెడ్డి,
పిటీషనరు/వాది తరపు న్యాయవాదులు,
15/1 అరండల్ పేట, గుంటూరు.
సెల్-:9848197118

కోర్టు నోటీసు
INTHE COURT OF THE PRL. JR. CIVIL JUDGE, TENALI,
O.S. 955/2022

Between :
M.Manikya Rao .... Plaintiff
Vrs
Smt. Kavuri Venkata Siva Satyavathi & 2 others .... Defendants

D2 : కావూరి తేజశ్విని, తండ్రి : లేటు కావూరి శ్రీనివాసరావు, విద్యార్థిని, డోర్ నెం. 2-24-3, నేషనల్ క్లబ్ రోడ్, నందులపేట, గాంధీనగర్, తెనాలి.
D3 :కావూరి బాల వెంకట మణికంఠ, తండ్రి : లేటు కావూరి శ్రీనివాసరావు, విద్యార్థి, డోర్ నెం. 2-24-3, నేషనల్ క్లబ్ రోడ్, నందులపేట, గాంధీనగర్, తెనాలి.

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరు దావాలో ముక్కామల మాణిక్యరావు అనగా వాది ప్రోనోటు బాకీ నిమిత్తం దావా దాఖలు చేయగా, అందులో మీకు నోటీసు జారీ చేయు నిమిత్తం ది. 15-03-2023న ఉదయం 10-30 గం.లకు వాయిదా అయివున్నది. సదరు వాయిదారోజున మీరుగానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు కాబడి పై కోర్టులో మీ ఆక్షేపణలు తెలియపరచు కోగలరు. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించెదరు. కావున ఇందులోని 2, 3 ప్రతివాదులు అయిన మీకు తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేర)

వాయిదా: 15-03-2023

ఇట్లు
వి.విశ్వేశ్వర శాస్త్రి,
వాది తరపు న్యాయవాది,
సెల్ : 7799300284

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.DIST. JUDGE:: GUNTUR
I.A NO: 1349/2019 IN C.M.A.NO: /2019

Between:
Shaik China khasim and Others ...Petitioners/ Appellants
And
Kattamuri Parvathi and Others ... Respondents

To,
R-2:chalavadi Annapurna,W/o. late Nageswara Rao, R/o. 2/18 Brodiepet, Guntur.
R-4: Maram Dhanalakshmi, W/o.Srinivasa Rao, R/o. Door No:7-6-112/A,Putta Road, 7 th lane Srinagar,Guntur.
R-5: Kande Hemalatha, W/o.Ramesh Babu, R/o. Door No:13-1-348, Macharla Town, Guntur Dist.

పై నెంబరు ఐ.ఎ.నెం: 1349/2019 ను C.M.A ను దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యము క్షమించమని కోరుతూ దాఖలు చేయగా సదరు పిటీషను లో రెస్పాండెంట్స్ అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 09-03-2023 కి వాయిదా వేసినారు. కావున ఆరోజునఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:09-03-2023

జి.సీతారామిరెడ్డి,
పిటీషనర్లు/ అప్పిలెంట్స్ తరపు అడ్వకేటు,
1/7 బ్రాడీపేట, గుంటూరు.

దాచేపల్లి విద్యార్థికి సైనిక్ స్కూల్లో సీటు

ప్రజాశక్తి-దాచేపల్లి



ఆల్ ఇండియా సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షలో స్థానిక ఏలియంపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థి సిహెచ్ నిహాల్ ఆర్యన్ ప్రతిభ చూపాడు. 300 మార్కులకుగాను 212 మార్కులు సాధించి సీట్ పొందినట్లు హెచ్ఎం వి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పద్మావతి తెలిపారు. నిహాల్‌ను పలువురు అభినందించారు.

18న ప్రత్యేక లోక్అదాలత్

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టులో ఈనెల 18న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తామనిఒ న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నరేందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. రాజీ పడదగిన కేసులను పరిష్కరిస్తామని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ప్రశంసాపత్రాలు పొందిన విద్యార్థులతో ఎల్ఐసి అధికారులు, ఏజెంట్లు, ఉపాధ్యాయులు

ఉత్తమ విద్యార్థులకు ఎల్ఐసి అవార్డులు

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని నాగులవరం జెడ్‌పి పాఠశాలలో ఎల్ఐసి వారి ఆధ్వర్యంలో 2021-22 స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు శుక్రవారం ప్రదానం చేశారు. ఎంపికైన వారికి అవార్డులను అందించిన ఎల్ఐసి వినుకొండ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మా నాయక్ మాట్లాడుతూ భవిష్యత్‌లో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. హెచ్ఎం శారదా దేవి మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచే పొదుపును అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నూనె కోటేశ్వరావు, ఏజెంట్స్ ప్రెసిడెంట్ చెరుకూరి హరనాథ్‌బాబు, ఏజెంట్లు ఎం.రమణారెడ్డి, జి.ఏడుకొండలురెడ్డి, సిహెచ్.దానపురెడ్డి, విద్యా కమిటీ చైర్మన్, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పరీక్ష సామగ్రిని అందుకుంటున్న విద్యార్థులు

ఈ నెలరోజులూ కష్టపడండి

ప్రజాశక్తి - నూజెండ్ల

మండల కేంద్రమైన నూజెండ్ల జెడ్‌పి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ శుక్రవారం నిర్వహించారు. పిఎంసి చైర్మన్ వంగూరి ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల రోజులు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని, పాఠశాలకు, కుటుంబానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా 130 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. హెచ్ఎం ఎస్.అన్నపూర్ణమ్మ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ గంగినేని వీరయ్య, టి.వెంకట నరసయ్య, పూర్వవిద్యార్థుల సంఘం సభ్యులు జి.రాఘవ, గోవిందయ్య, కుమార్, రమేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మజ, ఉపాధ్యాయులు ఎల్.అంజిరెడ్డి, సిహెచ్.సుభాష్ చంద్రారెడ్డి, పి.కిరణ్‌బాబు, లచ్చానాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ మరమ్మతులు 90 శాతం పూర్తి

- వేసవిలో అంతరాయం లేకుండా సరఫరాకు కృషి
- పరిశ్రమలు, వ్యవసాయ పంపుసెట్లకు సరఫరాపై ప్రత్యేక దృష్టి
- విద్యుత్ శాఖ నరసరావుపేట పట్టణ డిఇఇ వై.ఏడుకొండలు



ఇన్సులేటర్లు మారుస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - నరసరావుపేట

సాధారణ సమయంలో కంటే వేసవికాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. నేపథ్యంలో గృహ, పరిశ్రమలకు, ముఖ్యంగా వ్యవసాయ పంపుసెట్లకు నిరంతరం విద్యుత్ సరఫరాకు విద్యుత్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నట్లు విద్యుత్ పట్టణ డిఇఇ వై.ఏడుకొండలు చెప్పారు. ఈ అంశాలపై ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు.

మరమ్మతులు ప్రధానం ఎప్పుడంటే..?

ప్రతి ఏటా మార్చి నుండి విద్యుత్ వినియోగం పెరుగుతుంది. ఏప్రిల్, మే నెలల్లో ఇది మరింత పెరుగుతుంది. ఈ క్రమంలో విద్యుత్ ఉప కేంద్రాలపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుంది. ఒక్కోసారి సాంకేతిక లోపాలు తలెత్తి విద్యుత్ సరఫరా నిలిచి పోయేందుకు అవకాశం ఎక్కువగా. ఈ లోపాలను ముందుగానే గుర్తించి వాటిని సరి చేసేందుకు సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేస్తున్నారు. ఇలా మరమ్మతులు చేయడాన్ని ప్రీ మాన్‌సూన్ ఎన్‌స్పెక్షన్ (పి.ఎం.ఐ) అని పిలుస్తారు. దీనికోసం ప్రధాన నగరాల్లో ప్రతి రెండవ శనివారం కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేస్తారు. మార్చి మొదటివారం వచ్చేసరికి పూర్తి చేసి అన్ని ఉప కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగానికి సిద్ధం చేస్తారు.



వై.ఏడుకొండలు

పిఎంఐలో ఏం చేస్తారంటే..?

పిఎంఐలో ముందుగా చెట్ల కొమ్మలు కొట్టేస్తారు. ఎత్తయిన సుబాబుల్, జామాయిల్ తోటల గుండా ఉన్న విద్యుత్ తీగలకు తగలడం వలన ఎర్త్ ఫ్యూజులు కాలిపోతాయి. అవి ఎక్కడ పోయాయే గుర్తించి ఫ్యూజులు వేసి విద్యుత్ సరఫరా కొనసాగించాల్సి ఉంటుంది. 33 కెవి 11 కెవి ఎల్‌టి లైన్లతోపాటు నియంత్రికలకు సమీపంలో ఉండే చెట్లు కొమ్మలను తొలగిస్తారు. గాలులు వీచినప్పుడు విద్యుత్ వైర్లకు తగులుతూ ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తారు.

ఉప కేంద్రంలో తనిఖీలు..

నియంత్రికలు ఉప కేంద్రంలో ఉండే స్విచ్‌ను ఆన్ అండ్ ఆఫ్ ద్వారా ఒక ప్రాంతానికి సరఫరా అవుతున్న సరఫరా నిలుపుదల చేస్తారు. ఆన్ అండ్ ఆఫ్ చేసేటప్పుడు స్పార్కులు వస్తుంటాయి. ఈ లోపాలను సరిచేసేందుకు కొద్దిగా గ్రీజ్ రాస్తే స్పార్కులు రావు.

తరచూ ఇన్సులేటర్లు మారుసాం..

విద్యుత్ స్తంభాలపై ఉండే పింగాణి బాగాలే ఇన్సులెటర్లు. ఇన్సులేటర్లు విద్యుత్ స్తంభాల ద్వారా సరఫరా జరిగి షార్ట్ సర్క్యూట్ కాకుండా అడ్డుకుంటాయి. ఒక్కోసారి వాటిల్లో పగుళ్ళ ఏర్పడి షార్ట్ సర్క్యూట్ ఏర్పడుతుంది. వేసవిలో వినియోగం పెరిగినప్పుడు ఇన్సులేటర్లు పగిలిపోయే అవకాశాలు ఎక్కువ. ఈ నేపథ్యంలో ముందుగానే తనిఖీలు నిర్వహించి మరమ్మతులకు గురైన వాటి స్థానంలో కొత్తవి అమర్చుతాం.

తీగలను సరి చేయిస్తాం...

వేసవిలో వేడికి విద్యుత్ తీగలు మరింత వదులుగా అవుతాయి. పిఎంఐలో భాగంగా వదులుగా ఉన్న విద్యుత్ తీగలను, వాలిపోయిన స్తంభాలను సరి చేస్తాం. ఈ పనులన్నీ ఉప కేంద్రాల పరిధిలోని నిర్వహించి వేసవి మొదలయ్యే నాటికి పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉంటారు. నరసరావుపేట పట్టణానికి సంబంధించి కేటాయించిన రోజు వారి విద్యుత్ కోటాను సాధారణంగా మార్చిలో చేరుకుంటాం. ఒక్కోసారి కోటాని మించి కూడా అధిక వినియోగం నమోదవుతు ంది. మార్చి నుంచి విద్యుత్ వినియోగం పెరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరిలోనే 90 శాతం మరమ్మతులు పూర్తి చేశాం.

పరిశ్రమలు, వ్యవసాయ పంపుసెట్లకు నాణ్యమైన విద్యుత్

వేసవి అనుబంధంగా పలు ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమలకు, వ్యవసాయ పంపుసెట్లకు అవసరమైన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ శాఖ ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుంది. విద్యుత్ వినియోదారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడవద్దు. విద్యుత్ చౌర్యం చట్టరీత్య నేరం. విద్యుత్ విజిలెన్స్ అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తుంటారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే జైలు శిక్షతో పాటు భారీగా జరిమానాలు ఉంటాయి. వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించి శాఖ అభివృద్ధికి సహకరించాలి.

గ్యాస్ ధరల పెంపుపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మాచర్ల బస్టాండ్ సెంటర్లో శుక్రవారం నిరసన చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రజలపై భారాలు పడతాయన్నారు. మోడీ అధికారంలోకి వచ్చేనాటికి రూ.414 ఉన్న సిలిండర్ ధరను ఇప్పుడు రూ.1160 వరకు పెంచారని, సబ్సిడీకూడా రావడం లేదని అన్నారు. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ధరను ఏకంగా రూ.350 పెంచడం వల్ల ఆ భారమూ చిరువ్యాపారులతోపాటు సాధారణ ప్రజలపై పడుతుందన్నారు. నిత్యావసర వస్తువులు ధరలు రోజురోజుకూ ఆకాశాన్ని అంటుతుండగా ఆదాయాలు మాత్రం తగ్గుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ప్రజల్ని పీడిస్తున్న ఈ విధానాలను తిప్పికొంట్టేందుకు అన్ని రంగాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నిరసనలో నాయకులు బి.నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రెడ్డి, నరసింహారావు, ఎం.వెంకటేశ్వర్లు, డి.రామారావు, బిక్షాలు, టి.నరసింహా రావు, హరిహర, వీర రాఘవులు పాల్గొన్నారు.



సిలిండర్ మోస్తూ నిరసన తెలుపుతున్న సిపిఎం శ్రేణులు

రాష్ట్రాన్ని పారిశ్రామిక బాట పట్టించిన రామకృష్ణ

- నేడు కెసిపి సిమెంట్స్ వ్యవస్థాపకులు వెలగపూడి రామకృష్ణ జయంతి
- ఫ్యాక్టరీ ఆవరణలో సేవా కారక్రమాలు

: జిఎం బివిపిఎస్ చౌదరి



కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ, వెలగపూడి రామకృష్ణ



ప్రజాశక్తి - మాచర్ల

వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన రాష్ట్రానికి పారిశ్రామిక ప్రగతి అవసరమని గుర్తించి, ఆ దిశగా ఎనలేని కృషిచేసి రాష్ట్రాన్ని పారిశ్రామిక బాట పట్టించిన ఘనత వెలగపూడి రామకృష్ణకు దక్కుతుందని కెసిపి సిమెంట్స్ జనరల్ మేనేజర్ బివిపిఎస్ చౌదరి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 4వ తేదీన వెలగపూడి రామకృష్ణ జయంతుత్సవాలను స్థానిక కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా నిర్వహించడం, ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల నిర్వహణ అనవాయితీగా వస్తోందని చెప్పారు. ఈ క్రమంలో శనివారం రామకృష్ణ 127వ జయంతి సందర్భంగానూ ఈ కార్యక్రమాలు ఉంటాయన్నారు. మాచర్ల సిమెంట్ ఫ్యాక్టరీ స్థాపనతో అతి సమీపంలో ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వేల టన్నుల సిమ్మెంటు సబ్సిడీ ధరపై అందిందని, తద్వారా రాష్ట్రం సస్యశ్యామలం కావడానికి బాట ఏర్పడిందని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టు కూడా కెసిపి ఫ్యాక్టరీ నుండి ఎక్కువ మొత్తంలో సిమెంట్ సరఫరా చేసినట్లు గుర్తు చేశారు. 1896 మార్చి నాలుగో తేదీన సాధారణ రైతు కుటుంబంలో గుంటూరు జిల్లా (ప్రస్తుతం బాపట్ల జిల్లా) నగరం మండలంలోని బెల్లంవారిపాలెంలో జన్మించిన రామకృష్ణ ఉన్నత విద్యాభ్యాసం చేశారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఎన్నో ఉన్నత పదవులు అలంకరించిన ఆయన స్వాతంత్ర్యానంతరం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన రాష్ట్రంలో పరిశ్రమల అవసరాన్ని గుర్తించి సహకార రంగంలో చక్కెర కర్మాగారాలు, సిమెంట్ ఫ్యాక్టరీలు నెలకొల్పి రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కషి చేశారని వివరించారు. ఆయన స్థాపించిన పరిశ్రమలు ఎన్నో కుటుంబాలకు ఉపాధి కల్పిస్తుండగా విద్యారంగంలో వారు స్థాపించిన పాఠశాలలు విద్యా కుసుమాలను నేటికీ వెదజల్లుతున్నాయని అన్నారు.

గ్యాస్ ధరల పెంపుతో ప్రజలపై పెనుభారం

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు



కోబాల్ట్ పేటలో నిరసన తెలియజేస్తున్న ఐద్వా నాయకులు, మహిళలు

ప్రజాశక్తి-గుంటూరు : వంటగ్యాస్ ధరలు పెంచి, సామాన్య ప్రజలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెనుభారం మోపిందని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు.గ్యాస్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ శుక్రవారం స్థానిక శంకర్‌విలాస్ సెంటర్‌లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ నిత్యావసరాలు, పెట్రోలు, డీజల్ రేట్లు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు వంటగ్యాస్ ధరలు పెంచటం దారుణమన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకముందు గృహ వినియోగ సిలిండర్ ధర రూ.425లు ఉంటే ఇప్పుడు రూ.1,200లకు పెరిగిందని, వాణిజ్య సిలిండర్ ధరలను ఈ సంవత్సరంలో రెండుసార్లు పెంచిందని, తాజాగా రూ.350లు పెంచటంతో రూ.2,100లకు చేరిందన్నారు. దీంతో అన్ని రకాల ఆహార ఉత్పత్తుల తయారీ ఖర్చులు మరింత పెరుగుతాయని, అవి తిరిగి ప్రజలపైనే భారం పడుతుందన్నారు. తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి.ముత్యాలరావు, ఎంఎ చిష్టీ, ఐద్వా జిల్లా కార్యదర్శి లక్కా అరుణ, సిపిఎం పార్టీ నగర నాయకులు షేక్ ఖాశిం షహీద్, ఏ కళ్యాణి, షేక్ మస్తాన్ వలి, జి వెంకట్రావు, షేక్ ఖాశిం వలి, ఎం సాంబశివరావు, వి మూర్తి, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కోబాల్ట్ పేటలో ఐద్వా నిరసన..

గ్యాస్ ధరలను పెంచటాన్ని వ్యతిరేకిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక మహిళలు శుక్రవారం స్థానిక కోబాల్ట్ పేటలో గ్యాస్ సిలిండర్ రోడ్డుపై ఉంచి నిరసన తెలిపారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలను అదుపుచేయటంలో విఫలమైన ప్రభుత్వం, అంతలోనే గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. కేంద్రం ధరలు పెంచుతుంటే ప్రధాన ప్రతిక్షాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. కేంద్రం ఇదే విధంగా భారాలు మోపుతుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. నిరసనలో ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి, ఎస్.అంజలి, మరియమ్మ, గాలమ్మ, భవిత, సునంద, పిచ్చమ్మ, మణెమ్మ పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : గ్యాస్‌బండ ధరను తగ్గించాలని కోరతు పొన్నూరు భారత్ గ్యాస్ గోడౌన్‌వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా సమఖ్య, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఎ రామారావు, సమాఖ్య అధ్యక్షురాలు ఆర్ సుగుణ, హనీఫ్, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

వాడవాడలా సిఐటియు, ప్రజాసంఘాల నాయకుల ప్రచారం


తాడేపల్లి పట్టణంలో ప్రచారం


మంగళగిరిలో ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. తాడేపల్లి పట్టణంలోని నులకపేట, శివదుర్గాపురం, ఎంఎల్ రామయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. దుర్గారావు మాట్లాడుతూ కేంద్రం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలని ప్రజలను కోరారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డి.యేషయ్య, వీరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మంగళగిరి : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలను కోరుతూ శుక్రవారం మంగళగిరి పట్టణంలో వివిధ ప్రాంతాలలో మున్సిపల్ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేసి, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కులను హరించిందని విమర్శించారు. కార్మిక హక్కుల కొరకు జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు పి పూర్ణ, కే నాగరాజు, ఎం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు ఉచిత పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రమణా యశస్వి

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల కోసం ఉచిత నిర్ధారణ పరీక్షలను స్థానిక ఉర్దూ బాలుర హైస్కూల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమా న్ని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి పర్యవేక్షించారు. బుద్ధిమాంద్యం, వినికిడి, దృష్టి లోపాలున్న వారికీ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఎపిసి తెలిపారు. శారీరక వైకల్యం ఉన్న వారికి వీల్‌ఛైర్లు, ట్రై సైకిళ్లు, రోలేటర్లు, బుద్ధిమాంద్యం ఉన్న వారికి ఎంఆర్ కిట్స్, కంటిచూపు దెబ్బతిన్న వారికి బ్రెయిలీ కిట్లు ప్రభుత్వం ఉచితంగా అందచేస్తుందని చెప్పారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలోని భవిత కేంద్రాల్లో ఫిజియోథెరపి సేవలు, స్పీచ్ థెరపీ సేవలు అందిస్తున్నామని, అలాగే రవాణా, ఎస్కార్ట్ అలవెన్స్‌లు, హెచ్‌బిఎ అలవెన్స్, రీడర్ అలవెన్స్, గరల్స్ స్టైఫండ్ అందచేస్తున్నామన్నారు. ఈ శిబిరంలో 301 మందికి పరీక్షలు నిర్వహించినట్లు ఏపిసి తెలిపారు. కార్యక్రమంలో సహిత విద్య విభాగం జిల్లా సమన్వయకర్త ఎన్.శ్రీనివాసరావు, జిజిహెచ్ వైద్యులు డాక్టర్ రమణ యశస్వి, సైకాలజిస్ట్ సాయికిరణ్, చంద్రశేఖర్, అరుణ్‌కుమార్, డాక్టర్ నివేదిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉర్దూ డిఐ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలపై ఉదాశీనత తగదు

పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు, రవాణా జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడానికి నిరసనగా నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇటీవల దోపిడీ దొంగల చేతిలో సృష్టించిన బీభత్సంపై విచారణ జరిపించాలని ప్రదర్శనలో పాల్గొన్న పిసిసి అధ్యక్షులు మస్తాన్ వలి డిమాండ్ చేశారు. గంజాయి, మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరులో అలజడి సృష్టించిన ఘటనలను జిల్లా అధికారులు చాలా ఉదాశీనంగా తీసుకుంటున్నారని ఇప్పటికీ గంజాయి నియంత్రణపై పట్టించుకోవడంలేదన్నారు. మత్తు పదార్థాలకు యువత బలైపోతున్న రని ప్రభుత్వం జోక్యం చేసుకుని సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాల న్నారు. కాంగ్రెస్ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్, రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలపాటి అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి రత్తయ్య, కార్యదర్శి అహ్మద్ బాషా,నగర ఉపాధ్యక్షులు చేన్నంశెట్టి సాంబశివరావు,సయ్యద్ జాని గోల్డ్,ప్రధాన కార్యదర్శి బాబు రావు, సయ్యద్ సుబాని, బిజెనెపల్లి రాము,యూత్ కాంగ్రెస్ తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు మీర్ మహబూబ్ అలీ, నగర యన్ యస్ యుఐ అధ్యక్షులు కరీమా, తదితరులు పాల్గొన్నారు.





పిల్లలకు ఇష్టపడే ఆహారం ఇవ్వాలి

ఎపి ఆహార కమిషన్ ఛైర్మన్ చిట్టా విజయప్రతాపరెడ్డి

అక్షయపాత్రలో ఆహార నాణ్యత పరిశీలన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని ఆత్మకూరులో గల అక్షయపాత్ర లో శుక్రవారం పాఠశాల పిల్లలకు పెట్టే భోజనం తయారు చేసే విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ చిట్టా విజయ్ ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే విజయ్ ప్రతాప్ రెడ్డి 26 జిల్లాలలో పర్యటించారు. మధ్యాహ్న భోజనం అందిస్తున్న విధానంపై పాఠశాల పిల్లల అభిప్రాయాలను సేకరించి భోజన నిర్వహణలో లోపాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో పాఠశాలల్లో పిల్లలు మరింత ఇష్టపడి తినే విధంగా భోజనం ఉండాలని యాజమాన్యానికి పలు సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో గుంటూరు డిఈఓ శైలజ, మంగళగిరి ఎంఇఒ సత్యనారాయణ, అక్షయపాత్ర వైస్ ప్రెసిడెంట్ వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అవుతు సీత

మార్కెట్ యార్డు అభివృద్ధి ప్రణాళికపై సమావేశం

ప్రజాశక్తి-తెనాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి ప్రణాళికపై చర్చించేందుకు శుక్రవారం సాధారణ సమావేశం నిర్వహించారు. యార్డు చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తొలుత గతనెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెనాలిలో రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీపై పంపిణీపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి యార్డు పాలక వర్గం తరపున చైర్‌పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సీఎం తెనాలి రావటానికి చొరవ చూపిన ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 2023-24 అర్థిక సంవత్సంలో యార్డు అభివృద్ధి ప్రణాళికపై చర్చించారు. సమావేశంలో యార్డు కార్యదర్శి జెవి సుబ్బారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం, వైస్ చైర్మన్ వంపుగళ్ళ కృష్ణ, డైరెక్టర్లు అచ్యుత సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

అసెంబ్లీలో పని చేస్తున్న మల్టీ స్కిల్ వర్కర్‌లకు రెండు నెలల పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు డిమాండ్ చేశారు. మల్టీ స్కిల్ వర్కర్‌ల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో భాగ్యరాజు మాట్లాడుతూ, అసెంబ్లీ ప్రారంభ సమయంలో 75 మంది మల్టీ స్కిల్ వర్కర్‌లు విధులు నిర్వహించేవారని, సకాలంలో జీతాలు చెల్లించక పోవడం, తక్కువ జీతాలు చెల్లించడం తదితర కారణాల వల్ల వర్కర్ ల సంఖ్య 28 మందికి పరిమిత మైందని చెప్పారు. 28 మందికి కూడా రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. 28 మందిలో 17 మందికి పి ఎఫ్, ఈ ఎస్ ఐ కింద మినహాయించి రూ 12,500 జీతం ఇస్తున్నారని, మిగిలిన 11 మందికి గతంలో చెల్లించిన రూ. 12 వేలను ప్రస్తుతం రూ. 8 వేలకు తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి అద్దె ఇళ్లల్లో ఉంటూ విధులు నిర్వహిస్తున్న మల్టీ స్కిల్ వర్కర్‌ల వేదన ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. పెండింగ్ లో ఉన్న రెండు నెలల జీతం చెల్లించాలని, రూ 18,500లు ఇవ్వాలని, వర్కర్‌ల సంఖ్యను పెంచాలని కోరారు.


మాట్లాడుతున్న ఎం భాగ్యరాజు

ఆటోనగర్ కల నెరవేరేనా?

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా టౌన్-1 పరిధిలోని శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. వాసవినగర్,కృష్ణ మహల్ రోడ్, మద్ది మల్లయ్య వీధి, గీతా మందిర్ సెంటర్, రిజిస్టర్ ఆఫీస్, పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్, భాస్కర్ థియేటర్, గబ్బిటి వారి వీధి ప్రాంతాల్లో ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1.30వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

'రాష్ట్రం రావణ కాష్టంలా మారింది'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో శుక్ర వారం సమీక్షా సమావేశం నిర్వహించారు. టిడిపి సమీక్ష సమావేశాలలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో స్థానిక 22,26,30,31వ వార్డుల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, బూత్ లెవెల్ కన్వీనర్లు పాల్గొన్నారు. ఓటర్ల నమోదు, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురించి, పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై, క్లస్టర్ , యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ లెవెల్ కన్వీనర్లకు, పార్టీ శ్రేణులకు ప్రత్తిపాటి దిశా నిర్దేశం చేశారు. పుల్లారావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై అభిమానంతో జగన్‌కు ప్రజలు ఒకసారి అవకాశ మిచ్చినందుకు రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారుస్తున్నారని విమర్శించారు.

యువకుడిని చితకబాదిన బంధువులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిని ఆమె బంధువులు గురువారం రాత్రి చితకబాదారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తెనపల్లి మండలం కట్టమూరు సమీపంలోని దేవి శ్రీ పౌల్ట్రీ ఫారంలో పది కుటుంబాలకు చెందిన కూలీలు పనిచేస్తున్నారు. వీరితోపాటు రాజుపాలెం మండలం కొండమోడుకు చెందిన యువ కుడు యాటగిరి జయరాం తన తల్లితో పాటు కోళ్ళఫారంలో పనిచేస్తున్నాడు. ఇక్కడే పని చేస్తున్న మహిళ పట్ల జయరాం అసభ్యకరంగా ప్రవర్తించడంతో అతన్ని ఆమె బంధువులు పదిరోజుల క్రితం మందలించారు. పద్ధతి మార్చుకోని జయరాం,మళ్లీ ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తి ంచాడు. దీంతో మహిళ బంధువులు యాటగిరి వెంకటేశ్వర్లు, చదలవాడ హనుమంతరావులు ఆ యువకుడిని బెల్టుతో తీవ్రంగా కొట్టి చంపుతామని బెదిరించారు. ఈ మేరకు బాధితుడు ఫిర్యాదు చేయడంతో రూరల్ ఎస్ఐ ఆవుల బాలకృష్ణ కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-రొంపిచర్ల



మండలంలోని అన్నవరంలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పొలాలకు వెళ్ళిన వారి రోడ్డు పక్కన పడి ఉన్న మృతదేహాన్ని చూసి గ్రామస్తులకు సమాచారం తెలియజేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సిహెచ్ సురేష్‌బాబు, పోలీసులు అక్కడకు చేరుకుని మతదేహాన్ని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తి మతదేహం గా నిర్ధారణ చేశారు.మృతి చెందిన వ్యక్తి సుమారు 50 సంవత్సరాల వయస్సు, పొడుగుచేతుల చొక్కా, నలుపు రంగు లుంగీ ధరించి ఉన్నాడు. లుంగీ మీద బ్లూ కలర్ చుక్కలు, పూలు ఉన్నాయి. మృతదేహానికి సంబంధించిన వారెవరైనా రొంపిచర్ల పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని, తెలిపారు. మృతుని పూర్తి సమాచారం తెలియాల్సి ఉందని, ఎవరికైనా ఇందుకు సంబం ధించిన వివరాలు తెలిస్తే 9440796247 నంబరుకు ఫోన్ చేయాలని ఎస్ఐ తెలిపారు.

అద్దెలు కట్టలేక పోతున్నామంటున్న మెకానిక్‌లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆటోనగర్ కల నెర వేరేటట్లు కన్పించటం లేదని మెకానిక్ లు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణా లోపాలతో దీని ఏర్పాటు మరింత ఆలస్యం అవుతోందని విమర్శిస్తున్నారు. మండల పరిది లోని పోతావరం గ్రామం వద్ద ప్రాథమిక సౌకర్యాల ను పూర్తి చేసుకొని సిద్దంగా వున్న ప్లాట్‌ను వ్వటానికి ఎందుకు అభ్యంతరమో?అర్థం కావడం లేదంటున్నారు. పోతవరం వద్ద 42 ఎకరాల వా గు పోరంబోకు భూముల్లో ఆటోనగర్ ఏర్పాటుకు 2016లో అప్పటి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శ్రీకారం చుట్టారు. తరువాత ఈ భూమిని ఎపిఐఐసికి అప్పగించారు.దీంతో కోటి ఎనభై ఆరు లక్షల రూపాయలతో రోడ్లు, విద్యుత్తు,నీరు లాంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించారు. మూడు కోట్ల ఎనభై మూడు లక్షల రూపాయలతో వరద నీటి కాలువలుతో పాటుగా 28 ఎకరాలలో ప్లాట్లు కూడా వేసి సిద్ధం చేశారు. నోటి దాకావచ్చి అల్లుడు నోట్లో శని అన్నట్లు ఆటో నగర్ ఆగిపోయిం ది. రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలతో ఉండి లేని పనులు, చాలీచాలని డబ్బులతో గాలి, దుమ్ము, ధూళితో 15 సెక్టార్ లో వివిధ రకాల పనులు చేసే సుమారు 9 వందల వంది మంది వివిధ రకాల పనులు చేసే కార్మికులకు నిలువ నీడ లేకుండా పోయింది. కార్మికులకు మౌలిక వసతులు కల్పించిలే అవుట్‌తో తక్కువ రేట్లకు కేటాయించడం జరిగిందనే ఆనందం లేకుండా పోయింది.

అక్టోబర్ నెలలో మంత్రి రజిని ఏపీఐఐసీ డ్రైనేజీ బోర్డు అధికారులతో పోతవరం గ్రామంలో స మావేశం నిర్వహించి వర్కర్ల సాక్షిగా రోజుల్లో పనులు పూర్తి చేసి వారికి అందించాలని ఆదేశించారు. ఇది జరిగి ఐదు నెలలు కావస్తున్న ఆటో నగర్ పనులు ఒక్క అడుగు కూ డా ముందుకు పడలేదనీ ఆటో నగర్ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా వెంటనే చర్య తీసుకుని ఆటోనగ ర్ ప్లాట్లు ఇప్పించాలని వేడుకుంటున్నారు.

కల కలగానే ఉంది

యూనియన్ అధ్యక్షులు నలమోతు (బుజ్జి మేస్త్రి) సాంబ శివరావు మాట్లాడుతు ఈ ఆటోనగర్ కోసం పట్టణ కార్మికులు చేతి వృత్తుల వారు సుదీర్ఘ కాలముగా పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. ఒక స్థా యిలో స్థానిక మండల పరిధిలో బొప్పూడి (వద్ద గల ఆంజనేయ స్వామి గుడికి ఇరు ప్రక్కల వెంకటేశ్వర స్వామిగుడికి వున్న భూములను మొదట కేటాయించడం జరిగిందన్నారు. ఆ భూములు కోర్టు పరిధిలో ఉన్నందున తాత్కాలికంగా అప్పట్లో ఆగిపోయిందన్నారు. అనంతరం 2008 లో మోటార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ పేరుతో ప్రారంభమై 2011 వ సంవత్సరంలో పోతారం గ్రామం వద్ద సుమారు. 70(42ం28) ఎకరాల్లో కార్మికుల కు ప్లాట్స్ ఇవ్వటానికి ప్రభుత్వం సహకరించిందన్నారు. ముఖ్యమంత్రులు,మంత్రులు మారుతున్నారే కానీ ఆటోనగర్ వర్కర్ల కల ఇప్పటి వరకు కలగానే మిగిలిందంటున్నారు. పట్టణంలో సుమారుగా 6 వందల షెడ్లు వేసుకొని, 9 నుం చి 12 వేల మంది కార్మికులు రకరకాల పనులు చేస్తున్నారన్నారు.

అద్దెలు కట్టలేక పోతున్నాం

గ్యాస్ వెల్డింగ్ టింకరింగ్ చేసే కార్మికుడు షేక్ బాజీ మాట్లాడుతూ సుమారు 28 సంవత్సరాలుగా ఇదే వృత్తిలో ఉన్నానని చెప్పారు. ప్రస్తుతం రోడ్డుమీదే పనిచేస్తున్నామని, దీనికే రూ 3 వేల అద్దె చెల్లిస్తున్నట్లు చెప్పారు. గతం లో గ్యాస్ సిలిండర్ ధర 2 వంద ల రూపా యలుగా ఉంటే ప్రస్తుతం 4 వందల రూపాయలు ఉందన్నారు. కార్బైట్ గతంలో ఒక కేజీ 60 రూ. ఉండేదని ప్రస్తుతం రూ. 170గా ఉందన్నారు. ఇత్తడి రాడ్లు (వెల్డింగ్ కు వాడే) ప్రస్తుతం 60 రూ. ఉన్నా యన్నారు. గతంలో వేయి రూపాయల పని చేస్తే సుమారుగా 6, 7 వందల రూపా యలు దాకా మిగిలేవని ప్రస్తుతం అదే పనుల చేస్తే రెండు మూడు వంద లు కూడా మిగలడం లేదంటున్నారు.అద్దెలు కట్ట లేకపోతున్నామని, ఆటోనగర్ గనక ప్లాట్లు ఇస్తే అద్దె భారం తగ్గుతుందన్నారు.

ఇప్పటికైనా స్పందించాలి

టైర్లు పంచర్లు వేసుకునే మహబూబ్ సుభాని మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కుటుంబా లు గడవక వడ్డీలకు తెచ్చు కున్నా డబ్బులే ఇంతవరకూ కట్టలేకపోయామన్నారు. 25 సంవత్సరాలుగా టైర్లు పంచర్లు వేసుకునే పనులు చేస్తున్నానన్నారు. అప్పట్లో టైర్ పంచరకు వే సే స్టిక్కర్ రెండు రూపాయలని, ప్రస్తు తం ఆ స్టి కర్ పది రూపాయలకు పెరిగిందని చెప్పారు. పంచర్లకు వాడే లోషన్ రూ.150 నుంచి రూ.500కు పెరిగిందన్నారు. వచ్చేడబ్బులతో అద్దెలు,కు టుంబ ఖర్చులకు చాలటం లేదంటు న్నారు. ఇప్పటికైనా ఆటోనగర్లో ఉన్న ప్లాట్లు కేటాయించాలని కోరారు.



గోపాలపురం పాఠశాలకు సీజనల్ హాస్టల్ మంజూరు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని గోపాలపురం ఎంపిపి పాఠశాలలో సమగ్ర శిక్షణ ద్వారా సీజ నల్ హాస్టల్ మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పోలే రమ్మ మాట్లాడుతూ ఈ గవర్నమెంట్ స్కీమ్‌ని పాఠశాల విద్యార్థులందరూ ఉప యోగించుకోవాలని సూచించారు. ఉదయం టిఫిన్, సాయంత్రం భోజనం, స్టడీ అవర్ ఉంటాయని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. వలస వెళ్లే కార్మికుల పిల్లలకు కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ పెద్దలు శివరామకృష్ణ అన్నారు. సీజనల్ హాస్టల్ వల్ల విద్యార్థులు గైర్హాజరు కాకుండా వస్తారని, పూర్తి స్థాయి హాజరు ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు సమత తెలి పారు. ఉపా ధ్యాయులు జి.శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను అరికట్టండి

సిఎం జగన్‌కు కన్నా లేఖ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లాలో నకిలీ విత్తనాలు సరఫరా చేయడం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కోరారు. ఈమేరకు సిఎం జగన్‌కు శుక్రవారం ఆయన లేఖ రాశారు. నకిలీ విత్తనాల సరఫరాను వెంటనే అరికట్టాలని కోరారు. పల్నాడు ప్రాంతంలో పర్యటించిన సందర్భంలో పలువురు రైతులు నకిలీ విత్తనాల గురించి తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాల సరఫరాను వారికి సహకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రవీంద్రనగర్‌లో శుక్రవారం రాత్రి ఒక మహిళ మెడలో గొలుసు చోరీ చేసినట్టు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం రవీంద్ర నగర్ రెండో లైన్ వద్ద సామినేని నాగదీపిక దగ్గరలోని షాపింగ్ మాల్‌లో సరుకులు కొనుటకు వెళుతూ ఉండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి వెనక నుండి ఆమె మెడలోని గొలుసు లాక్కుపోయారు. ఈమేరకు నాగదీపిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టాభిపురం సిఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరుగుతోంది.

విద్యకు దూరంగా గ్రామీణ బాలికలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



గ్రామీణ ప్రాంతాల్లో బాలికలు ఎక్కువ శాతం ఉన్నత విద్యకు నోచుకోవడం లేదని కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ కార్యదర్శి కోనేరు శివకాంచనలత ఆవేదన వ్యక్తం చేశారు. కెఎల్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఫెమ్ ఫ్లేర్ ముగింపు సభకు ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల ముఖ్య కార్యదర్శి వాణిమోహన్, డిఐజి రాజ్ కుమారి హాజ రయ్యారు. ఈ సందర్భంగా శివకాంచనలత మాట్లాడుతూ భారత దేశంలో నగరీకరణ పుణ్యమా అని పట్టణప్రాంతాల్లో మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యపై వెనుకబాటు తనం చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తాము ఫెమ్ ఫ్లేర్ పేరుతో మహిళా మహోత్సావాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మహిళకు సమున్నత స్థానం దక్కాలంటే మహిళలు విద్యావంతులు అయితేనే సాధ్యపడుతుందన్నారు.

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ (ఉద్యోగుల) క్రికెట్ టోర్నీకి ప్రకాష్ బాబు

ప్రజాశక్తి - చేబ్రోలు



గత కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ టీం తరపున ఆడుతున్న ఎం ప్రకాష్ బాబు పంజాబ్ లో త్వరలో జరగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ (ఉద్యోగుల) క్రికెట్ టోర్నమెంట్ 2022 - 2023 క్రికెట్ టోర్నమెంటు లో మన రాష్ట్రం తరఫున పాల్గొంటున్నానని ప్రకాష్ బాబు తెలిపారు. ప్రకాష్ బాబు గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం చెరువులోపాలెం గ్రామ నివాసి. ప్రకాష్ బాబు సూర్యదేవర నరసయ్య గవర్నమెంట్ హై స్కూలు చేబ్రోలు లో స్కూల్ అసిస్టెంట్‌గా ఉపాధ్యాయ విధులు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంటు లో ఆడటానికి ఎంపిక కావడం ఆనందంగా వుందని ఎం ప్రకాష్ బాబు తెలిపారు. పంజాబ్ లో ఆడబోతున్న టోర్నమెంటు టీం కెప్టెన్‌గా పి.అరుణ్ కుమార్ ఐఎఎస్ వ్యవహరిస్తున్నరని ప్రకాష్ బాబు తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వం12.03.2023 నుండి - 19.03.203 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ క్రికెట్ జట్టు యొక్క డిప్యుటేషన్ 9.03.2023 నుండి 21.03.2023 (13) రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధారణ పరిపాలన (సేవా సంక్షేమం) శాఖ. సేవా సంక్షేమం - క్రీడలు మరియు ఆటలు ప్రత్యేక సాధారణ సెలవును మంజూరుకు జీవో 423 ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. హర్షాన్ని వ్యక్తం చేస్తున్న చెరువులోపాలెం గ్రామస్తులు త్వరలో పంజాబ్ లో మహలి ఆల్ ఇండియా సివిల్ సర్విస్ (ఉద్యోగుల) క్రికెట్ టోర్నమెంట్ 2023 టోర్నమెంటు టీంలో ఆడటానికి యం.ప్రకాష్ బాబు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.

చర్మకారుల భవన నిర్మాణం నిలుపుదల

- హైకోర్టులో పిల్ దాఖలు చేసిన మాజీ సైనికోద్యోగి
- లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం




ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని పాత ఐజిసి కంపెనీ పక్కన చర్మకారుల కోసం నిర్మిస్తున్న షాపులను ఇటీవల ప్రభుత్వ అధికారుల నిలుపుదల చేశారు. హైకోర్టు ఈ నిర్మాణాలపై స్టే విధించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. గతంలో కటికల ఇస్రాయేలు అనే విశ్రాంత సైనికోద్యోగికి ప్రభుత్వం పది సెంట్ల స్థలాన్ని కేటాయించింది. కేటాయించిన స్థలం కొండ కావడంతో మాజీ సైనికోద్యోగి ఎటువంటి నిర్మాణాలు చేయలేకపోయారు. ఇటీవల ప్రభుత్వం చర్మకారుల జీవనోపాధి పెంచడానికి ఈ స్థలంలో షాపులు నిర్మించాలని నిర్ణయించింది. ఆ మేరకు అధికారులు నిర్మాణాలు చేపట్టారు. ఈ సందర్భంగా కొండ మొత్తాన్ని చదును చేశారు. చర్మకారుల కోసం నిర్మిచాలనుకున్న గదులు పునాది దాటి కొద్దిమేర గోడలు కూడా పైకి లేచాయి. తనకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో షాపులు ఎలా నిర్మిస్తారంటూ మాజీ సైనికోద్యోగి ఇస్రాయేల్ హైకోర్టులో పిల్ (నెం 139) దాఖలు చేశారు. హైకో ర్టులో 41 396 నెంబరు మీద ఈ పిల్‌కు సంబంధించి రిజిస్ట్రేషన్ కూడా అయ్యింది. దీంతో హైకోర్టు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి, తాడేపల్లి మంగళగిరి కార్పొరేషన్ కమిషనర్, తాడేపల్లి తహశీల్దార్‌లకు నోటీసులు జారీ చేసింది. దీంతో అధికారులు వెంటనే నిర్మాణాలను నిలుపుదల చేశారు. ఇప్పటికే ఈ నిర్మాణాల మీద అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొండను తొలచి పెద్దఎత్తున మట్టిని విక్రయించారనే ఆరోపణలు వినవస్తున్నాయి. నిర్మాణాలపై ఇప్పటికే లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. మరలా ఎప్పటికి ఈ నిర్మాణాలు పూర్తవుతాయోనని సందేహం స్థానికుల్లో నెలకొంది. గత టిడిపి హయాంలో వైసిపి స్థానిక మున్సిపాలిటీలో అధికారంలో ఉన్న సమయంలోనే ఈ స్థలంలో పట్టణ మంచినీటి కష్టాలు తీర్చేందుకు వాటర్ ట్యాంకు నిర్మించాలని తీర్మానించారు. ఇందుకోసం అప్పట్లోనే రూ.60 లక్షలు వ్యయం చేశారు. పెద్దఎత్తున మూడు శిలాఫలకాలు మంత్రుల పేరుతో వేయించారు. ఆ శిలాఫలకాలు ఇటీవల పగలగొట్టారు. కొత్తగా చర్మకారుల గదుల నిర్మాణం పేరుతో మరో శిలాఫలకం వెలిసింది. ఎండకు ఎడుతూ మంచుకు తడుస్తూ ఇనుము కూడా తుప్పు పట్టే అవకాశముందని స్థానికులు భావిస్తున్నారు. గతంలోగానీ, ఇప్పుడుగానీ ఈ స్థలంలో నిర్మాణాల కోసం సుమారు కోటి రూపాయలు ప్రజా ధనాన్ని వెచ్చించారు. ఫలితం మాత్రం శూన్యం. ఒక విశ్రాంతి సైనికోద్యోగికి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిర్మాణాలకు పూనుకోవడం అధికారులు చేసిన తప్పుగా ప్రజలు భావిస్తున్నారు.

తహశీల్దార్ స్పందన

దీనిపై తాడేపల్లి తహశీల్దార్ నాగిరెడ్డి స్పందించారు. ప్రస్తుతం చర్మకారుల భవనం నిర్మిస్తున్న ఎప్పటినుంచో కొండగా ఉందని చెప్పారు. ప్రభుత్వం కేటాయించిన విశ్రాంత సైనిక ఉద్యోగులకు కేటాయించిన స్థలంలో ఆయన ఉండటం లేదని చెప్పారు. ఈ స్థలాన్ని గతంలో రెవెన్యూ నుంచి మున్సిపాలిటికి బదలాయింపు చేయడం జరిగింది. ప్రస్తుతం కోర్టు స్టే ఇచ్చిందని సంబంధిత అధికారులు కోర్టులో ఇందుకు సంబంధించి సమాధానం చెప్పారని కోర్టు ఎండార్స్‌మెంట్ ఇచ్చిన తరువాత పనులు మొదలు పెడతామని చెప్పారు. నిలుపుదల చేసిన పనులు మరల మొదలు పెడతామని చెప్పారు.





'జగనాసుర రక్తచరిత్ర' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

అధికారంలోకి రావటానికి అవాచకులు, చవాకులు పేలిన జగన్‌ది ఇప్పుడు జగనాసుర రక్త చరిత్రగా మారిందని టిడిపి నేతలు విమర్శించారు. శుక్రకవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని టిడిపి నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును టిడిపిపై నెట్టి,'నారాసుర రక్త చరిత్ర' అంటూ ఆరోపణలు చేసిన జగన్, ఎన్నికల సమయంలో నిందితులు బయటపడ్డా



ఆయన పెదవి విప్పటం లేదన్నారు. త్వరలోనే నేరస్థులు జైలుకు వెళ్ళక తప్పదన్నారు. నాయకులు టి.హరిప్రసాద్, మహ్మద్ ఖుద్దూస్, డాక్టర్ వి.శేషగిరిరావు, కనకరాం బాబు, కె.ఏడుకొండలు, జె.మహేష్, జి.సుబ్బ య్య, కౌన్సిలర్లు డి.అనిత, బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు.

పౌరాణిక కళాకారుడు శ్రీనివాసరావుకు సన్మానం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

శకపురుషుని శతజయంతి పేరిట స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎన్టీఆర్ నటించిన భాగ్యరేఖ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో పట్టణానికి చెందిన పౌరాణిక నాటక కళాకారుడు గొల్లపూడి శ్రీనివాసరావును పెమ్మసాని పోతురాజు, రమావత్ శ్రీనివాసనాయక్, దాసరి నరసయ్య, వి.శ్రీరామ్మూర్తి, జి.నాగ పృధ్వి, డి.సాయిసుబ్రహ్మణ్యం, సత్కరించారు. అయినాల మల్లేశ్వరరావు, ఇ.శ్రీనివాసరావు, ఎస్. సాంబశివరావు, డి.భవాని తదితరులు పాల్గొన్నారు.



దూడలపై కుక్కల దాడి



దాడిలో గాయపడ్డ దూడ

ప్రజాశక్తి-పెదనందిపాడురూరల్

ఇటీవల కాలంలో పెదనంది పాడులో కుక్కల దాడులు ఎక్కువ కావడంతో ప్రజలు భయపడు తున్నారు. పశువుల పాకలలో కట్టేసి ఉన్న దూడలను కుక్కలు లక్ష్యంగా చేసుకొని మూకుమ్మడిగా దాడి చేసి పీక్కు తింటు న్నాయి. ఈ సంఘటనలతో పశువుల రైతులు భయాందోళన లకు గురవుతున్నారు. గురువారం రాత్రి స్థానిక ఉత్తర వీధిలో లావు వెంకటేశ్వర్లు చెందిన పశువుల పాకలో కట్టేసి ఉన్న దూడపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. పక్కనే ఉన్న పశువులు అరవడంతో యజమానులు వచ్చి దాడి చేస్తున్న కుక్కలను తరిమేశారు. అప్పటికే గాయాల పాలైన దూడకు చికిత్స చేస్తున్నారు. ఎర్రం శివయ్యకు చెందిన పశువుల పాకలో రెండు దూడలను కుక్కలు దారుణంగా దాడి చేసి చంపి పీక్కొని తిన్నాయని రైతులు తెలిపారు. గతంలో కూడా దక్షిణ వీధిలోని పశువులు పాకలపై కుక్కలు దాడి చేసి దూడలను చంపి వేశాయన్నారు ఇప్పటికైనా గ్రామాధి కారులు కలుగజేసుకొని కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మాజీ స్పీకర్ బాలయోగికి టిడిపి నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి

మాజీ లోకసభ స్పీకర్ జిఎంసి బాలయోగి వర్థంతి సందర్భంగా టిడిపి నాయకులు ఆయనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళగిరి నియో జకవర్గ టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఈ సందర్భంగా ఓ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు దామర్ల రాజు, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, గోశాల రాఘవ, తమ్మిశెట్టి జానకి దేవి, సుభాని, వై భాగ్యరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణ టిడిపి కార్యాలయంలో శుక్రవారం మాజీ స్పీకర్ విఎంసి బాలయోగి సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పిలుపుమేరకు రాజకీయాల్లోకి వచ్చిన బాలయోగి ప్రజలకు సేవలందించి తన జీవితన్నా సార్థకత చేసుకున్నారని అన్నారు. కోనసీమలో జన్మించిన బాలయోగి బలహీన వర్గాల ప్రజల కోసం తనకు వచ్చిన పదవిని వినియోగించుకున్నారని తెలిపారు. అలాగే రెండు రోజుల క్రితం మృతిచెందిన ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దాసు, డి.జ్యోతిబసు, డి.సుందరరావుయాదవ్, బి.రామ కృష్ణారావు, డి.రామారావు, ఎ.మురళీ తదితరులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉండవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసం నుండి కొండవీటివాగు ఎత్తిపోతల పథకం వరకు కృష్ణాకరకట్ట ప్రాంతం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇ ఎ.సత్యనారాయణ, ఎఇ షణ్ముఖరావు ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

విద్యార్థులు ఇష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ ఎన్ఎల్‌కెఎంవి ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పొన్నూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆలపాటి సుబ్బారాయుడు మెమోరియల్ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, డిబేట్ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ పొన్నూరు శాఖ చీఫ్ మేనేజర్ పి.మురళీకృష్ణ, బ్యాంకు మహిళా అధికారులు, సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

మేడికొండూరులో నేడు గ్రామసభ

ప్రజాశక్తి- మేడికొండూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే పనులు మండలంలో శరవేగంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మండలంలోని పొనుగుపాడు, కంద్రికకు సంబంధించిన రెవెన్యూ పరిధిలోని సర్వే పనులు పూర్తయినట్లు తహశీల్దార్ జి.అరుణకుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మేడికొండూరు సచివాలయం-1 లో శనివారం గ్రామసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పొనుగుపాడ, కంద్రిక గ్రామ రెవెన్యూ పరిధిలోని రైతులందరూ తప్పక పాల్గొనాలని తెలిపారు. గ్రామసభకు జెసి, ఆర్డిఒ, పలువురు అధికారులు పాల్గొంటారని తెలిపారు.

'భారత్ బచావో'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరులోని సిపిఐ కార్యాలయంలో ఈ నెల 5వ తేదీన నిర్వహించ తలపెట్టిన భారత్ బచావో జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఏపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.భాస్కంరావు పిలుపు నిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం భారత్ బచావో జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం భాస్కరరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అరాచకపాలన సాగిస్తోందని విమర్శించారు.



గుండె వ్యాధులకు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి శ్రీరామనగర్ కాలనీ ఎపిఎస్‌పి పెన్షనర్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం అసోసియేషన్ పదో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ సెంటిని హాస్పిటల్ సౌజ న్యంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో గుండె వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. శిబిరాన్ని అసో సియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు ప్రారంభించారు. బిపి,షుగర్ ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ హరీష్ వైద్య పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి గోవర్ధన్, అసోసియేషన్ నాయకులు తోట సాంబశివరావు, పావనరావు, ఎమ్మెస్ కె.శ్రీధర్, భాస్కర్ రెడ్డి, గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, బాలకృష్ణ, డి.మోహనరావు పాల్గొన్నారు.

వనరుల్ని సక్రమంగా వినియోగించుకోవాలి

రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి విజయ్ కుమార్



వర్క్‌షాప్‌నకు హాజరైన ఉద్యోగులు



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు :మానవ వనరులు, ప్రకృతి వనరులను సక్రమంగా వినియోగించుకొని, పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మనసు పెట్టి పనిచేస్తే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు చేరుకోవచ్చని రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి విజయ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్ శంకరన్ హాల్లో రాష్ట్ర ప్రణాళిక విభాగం (ప్లానింగ్) శాఖ ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధి, స్పందన అంశాలపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో విజయ కుమార్, గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు ఎం.వేణుగోపాల్‌రెడ్డి, శివ శంకర్ లోతేటి, గుంటూరు ఎస్పీ ఆరిఫ్‌హఫీజ్, జేసీ రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి పాల్గొన్నారు. జెసి రాజకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయ కుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు, వనరులు, ప్రకృతిని ఆధారంగా చేసుకొని అన్ని రంగాలలో సుస్థిరాభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్రంలో ఐదు కోట్ల మందికి సేవ చేసే అవకాశం పది లక్షల మంది ఉద్యోగులకు దక్కిందని, దానిని వినియోగించుకోవాలన్నారు. సమాజం, ప్రజలు, పరిస్థితులు, వనరులు, విద్యా, వైద్యం, పరిశుభ్రమైన తాగు నీరు, పౌష్టికాహారం, లింగ సమానత్వం, సమాజ సమానత్వం, ప్రకృతి ప్రసాదించిన వనరులను సకాలంలో సద్వినియోగం చేసుకోవడం ద్వారా సుస్థిరాభివృద్ధిని సాధించవచ్చన్నారు. కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్‌డిజి గోల్స్, స్పందన కార్యక్రమాలపై జిల్లాలో ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని, కావున ఈ అంశాలపై అధికారులు మనసు పెట్టి పని చేయాలన్నారు. పల్నాడు కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం నిర్వహణ తీరును వివరించారు. పల్నాడు జిల్లాలో 13,316 ధరఖాస్తులను స్వీకరించి, పరిష్కారానికి కషి చేశామని, స్పందన సమస్యల పరిష్కారానికి రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, మహిళా, శిశు సంక్షేమం, ఆరోగ్యం వంటి మూడు విభాగాలను ఏర్పాటు చేసి 5 గురు జిల్లా అధికారుల కమిటీని ఏర్పాటు చేసి సత్వర పరిష్కార మార్గం చూపుతున్నామన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు అనుసరించిన మర్గాలపై అవగాహనకు సచివాలయాలు, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పట్టణాభివృద్ధి శాఖ అధికారులు వివరించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. వెంకట శివరామిరెడ్డి, సిపిఒ శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

యాప్‌తో నష్టపోయిన మహిళకు ఉపశమనం



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సోషల్ మీడియాలో యాప్ ద్వారా రూ.4.75 లక్షలు కోల్పోయిన ఒక మహిళకు పోలీసులు సకాలంలో స్పందించి ఆమె సొమ్ము తిరిగి ఇప్పించిన ఘటన శుక్రవారం జరిగింది. జిల్లా ఎస్పి ఆరిఫ్ హఫీజ్ కథనం ప్రకారం తెనాలి చెంచుపేటకు చెందిన నెలకుర్తి త్రివేణీ కాటర్పిల్లర్ అనే అప్ ద్వారా రూ.4.75,600 జమ చేసింది. తరువాత తాను మోసపోయాయని గ్రహించి పోలీసులను ఆశ్రయించింది. సైబర్ క్రైం పోలీసులు వెంటనే రంగంలోకి దిగి విచారించారు. ఆమెకు సంబంధించిన బ్యాంకు వివరాలను అడిగి తెలుసుకుని తక్షణమే స్పందించి సంబంధిత బ్యాంకు అధికారులు లతో మాట్లాడి ఆమె కు సంబంధించిన డబ్బులు తిరిగి ఆమె అకౌంట్‌నకు తెప్పించారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ మోస పూరిత యాప్ ద్వారా తన అకౌంట్లో తెలియకుండానే డెబిట్ అయి తిరిగి జిల్లా ఎస్పి చొరవతో డబ్బులు తనకు వచ్చాయన్నారు. జిల్లా ఎస్పికి, సైబర్ క్రైమ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు యాప్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడినట్లు అయితే వారు సైబర్ క్రైమ్ కు సంబంధించిన ఉచిత ఫోన్ నెంబర్ 1930 కి కంప్లైంట్ ఇవ్వాలి అని తెలిపారు. ఈ సందర్భంగా త్రివేణి ఎస్పిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సి.ఐ. నరసింహ రావు, ఐటీ కోర్ ఇన్‌చార్జి యస్ ఐ వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి సదస్సులో సత్తా చాటిన వివిఐటి విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్

ప్రజాశక్తి-తెనాలి:

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక దృక్పదంలో ముందడుగు వేయాలని వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. సిస్థిరాభివృద్ధి లక్ష్య సాధనకు ఐక్య రాజ్యసమితి సాధారణ సభ రూపొందించిన అజెండా 2030 ప్రధాన అంశంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో దేశవ్యాప్తంగా ఈనెల ఒకటిన నిర్వహించిన సదస్సులో నంబూరు వివిఐటి విద్యార్థులు సత్తా చాటారు. సదస్సులో మొదటి బహుమతిని దక్కించుకున్నారు. సదస్సులో బిజినెస్ ప్లాన్, నూతన సాంకేతికతపై విద్యార్థుల ప్రజెంటేషన్ ఆధారంగా మొదటి బహుమతిని యుటోపియా న్యూట్రిసిటికల్స్ సీఈవో, వ్యవస్థాపకురాలు డాక్టర్ బి.శ్రీలక్ష్మి రమ్యకృష్ణ చేతుల మీదుగా అదుకున్నారని చైర్మన్ విద్యాసాగర్ వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి, అకడమిక్స్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, అడ్మిన్ డీన్ డాక్టర్ ఎన్.కుమారస్వామి, డాక్టర్ కె.యుఎల్ సోమశేఖర్ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

ఉద్యోగినులకు ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపిఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు రెండ్రోజులపాటు నిర్వహిస్తున్న ఆటల పోటీలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. స్థానిక ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ హోం ప్రాంగణంలో ఈ పోటీలను జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఘంటసాల శ్రీనివాసరావు, శెట్టిపల్లి సతీష్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. నగరంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా ఈ ఆటల పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ అనుమతి మంజూరు చేశారని, కావున మహిళా ఉద్యోగులు నేడు జరిగే ఆటల్లోనూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో మహిళా చైర్‌పర్సన్ ఎం.రాధారాణి, కన్వీనర్ లక్ష్మీ రమ్య, నాయకులు పాల్గొన్నారు.

వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత : విసి

ప్రజాశకిక్త - ఎఎన్‌యు



వన్య ప్రాణులను కాపాడుకోవడం అందరి బాధ్యత అని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి పిలుపునిచ్చారు. ప్రపంచ వన్య ప్రాణుల సంరక్షణా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విశ్వ విద్యాలయ "ఎకో క్లబ్ మరియు నేషనల్ గ్రీన్ కార్ప్స్' సంయుక్తంగా నిర్వహించబోతున్న కార్యక్రమాల ప్రతిని విసి, ఆచార్య బ్రహ్మాజి తదితరులు ఆవిష్కరించారు.

ఎయిమ్స్ సెక్యూరిటీ గార్డులను తిరిగి పనిలోకి తీసుకోవాలి

అడ్మినిస్ట్రేషన్ అధికారికి సిఐటియు, యూనియన్ నాయకులు వినతి



వినతి పత్రం ఇస్తున్న నాయకులు చెంగయ్య తదితరులు

ప్రజాశక్తి - మంగళగిరి

2019నుండి ఎయిమ్స్‌లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న 84 మందిని ఎలాంటి నోటీసులు లేకుండా ఎయిమ్స్ జాయింట్ సూపరింటెండెంట్ రామ్మోహన్, సెక్యూరిటీ సూపర్వైజర్ బి హరికష్ణ వారి ఇష్టానుసారం తొలగించడం అన్యాయమని ఏపీ సెక్యూరిటీ గార్డ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రమేష్ బాబు విమర్శించారు. వారిని పనిలోకి తీసుకోవాలని కోరుతూ ఎయిమ్స్ అధికారులకు సిఐటియు, యూనియన్ నాయకులు, తొలగించిన సెక్యూరిటీ గార్డులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతు ఎయిమ్స్ నిర్మాణ దశ నుండి రెండు కొండల మధ్య అడవిలా ఉండి కనీస వసతులు కూడా లేని పరిస్థితిలో కూడా గత నాలుగేళ్ళుగా పనిచేశారన్నారు. వీరిలో పది నుండి పిజీ వరకు చదువుకున్న వారు కూడా ఉన్నారని తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన వీరికి కనీస ముందస్తు సమాచార కూడా లేకుండా 84 మందిని తొలగించడం దారుణమని తెలిపారు. తొలగించిన స్థానంలో కొందరిని మాజీ సైనికులను తీసుకోవడం జరిగిందని తెలిపారు. తొలగించడం వలన తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని సెక్యూరిటీ గార్డులు అధికారుల ముందు వాపోయారు. స్పందించిన ఎయిమ్స్ సూపరింటెండెంట్ సమస్యను డైరెక్టర్ దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు వారికి ఎయిమ్స్‌లో సెక్యూరికీ, అటెండర్, ఎఎస్‌ఒ, ఎటిఎస్ లాంటి పోస్టులు కేటాయించి ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. తొలగించిన వారిని పనిలోకి తీసుకునేంత వరకు ఉద్యమిస్తామని తెలిపారు. వినతి పత్రాలను ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, కేంద్ర ఆరోగ్య కార్యదర్శి, రాష్ట్ర ఆరోగ్యమంత్రికి, గుంటూరు జిల్లా కలెక్టర్, తాసిల్దార్‌కు, గుంటూరు, బాపట్ల ఎంపిలకు మెయిల్ ద్వారా వినతి పత్రాలు పంపించినతట్లు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్య, ఎం రవి, సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, ఎయిమ్స్ హాస్పిటల్ సెక్యూరిటీ గార్డ్స్ అసోసియేషన్ నాయకులు జి కోటేశ్వరావు, కే శివ శంకర్, ఎం ఆశీర్వాదం, ఆర్ వెంకటేష్ తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎపి సెక్యూరిటీ గార్డ్సు అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రచురించిన క్యాలెండర్ ఆవిష్కరించారు.

ఉద్యోగులకిచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

ఎపిజిఇఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కార్‌రావు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక కృషి భవన్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆస్కార్‌రావు మాట్లాడుతూ ఉద్యోగులు సమస్యలపై పోరాటానికి సిద్దంగా ఉన్నామని, ఉద్యోగ రీత్యా అన్ని శాఖల ఉద్యోగులు చాలా దయనీయ పరిస్థితిలో ఉన్నారన్నారు. ప్రతీ ఉద్యోగికి ప్రభుత్వ బకాయిలు చెల్లింపులు జరగట్లేదని, నెలనెలా బకాయిలు వేల కోట్ల రూపాయలు పెరుగుతున్నాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి రూ.14 వేలకోట్లు బకాయి ఉందన్నారు. పదవీ విరమణ తర్వాత నియామకాలు లేక ముగ్గురి, నలుగురి పని ఒక్కరే చేస్తూ పని ఒత్తిడికి గురవుతున్నారని, సకాలంలో జీతాలు రాక ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వంపై విపరీతమైన ఆశలు పెట్టుకున్న ఉద్యోగులు నిరాశ, నిస్పృహతో కొట్టుమిట్టడుతున్నారు.సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సకాలంలో డి.ఏ చెల్లింపులు, ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, వంటి హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. జడ్జిలకు, కార్మికులకు, ప్రజా ప్రతినిధులకు ఉన్న చట్టాల మాదిరిగా ఉద్యోగులకూ ఒకటో తారీఖున వేతనాల చెల్లింపునకు చట్టం చేయాలని ప్రజా ప్రతినిధులకు ఒకటో తేదీ చెల్లింపులు చట్టం చెయ్యాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రాజు, రాష్ట కార్యదర్శి విజయకుమార్, జిల్లా మహిళా విభాగం నాయకులు ఎల్.పద్మావతి, లక్ష్మీ సామ్రాజ్యం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కరిముల్లా షాఖదిరి, పట్టణ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, పెన్షనర్ సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి,



మాట్లాడుతున్న ఆస్కార్‌రావు